ఎస్ఐ సుధాకర్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ -రాజాపేట

మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ఆదివారం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, నేత కటకం గణేష్ నేత, బల్ల మహేష్ నేత ,గోలి కిరణ్ నేత , కలకుంట్ల చిన్న పోచయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 15 మే 2022

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	43.8	36.1
సూర్యాపేట	43.5	33.7
యాదాద్రిభువనగిరి	43.9	31.9



ప్రజా హక్కులకోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీలకు అండగా ఉండండి

- సీపీఐ(ఎం)లో భారీగా చేరికలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజల హక్కుల కోసం నిరంతరం సమరశీలా పోరాటాలు నడుపుతున్న కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆదరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం అయిలాపురం గ్రామంలో సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన 150 మంది సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జూలకంటి మాట్లాడుతూ సామాన్యులకు అండగా నిలబడి వారి సమస్య పరిష్కారానికి పాలకులతో కలబడి ఎదురోడ్డిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో ఫాసిస్టు విధానాలు అవలంబిస్తూ మనుషుల మధ్య మతం చిచ్చు రేపుతున్న బీజేపీని ప్రజా క్షేత్రంలో నిలబెట్టి లౌకిక భావనను నిలబెట్టి, రాజ్యాంగ పరిరక్షణకు నడిపే ప్రజాపోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాల నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని పేదల హక్కులకు సాధన కోసం నిరంతరం ఉద్యమాలు సాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మండలనాయకులు బాబూనాయక్, నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు హనుమానాయక్, వెంకటేశ్వర్లు, సాయన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



పుస్తక పఠనంతోనే విజ్ఞానం

తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కుమార్

నవతెలంగాణ -మోత్కూరు

పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మోత్కూరు శాఖా గ్రంథాలయ ఆవరణలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆయిల్ ఫెడ్ సంస్థ నుంచి మంజూరు చేయించిన రూ.10 లక్షలతో నిర్మించనున్న అదనపు భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం ద్వారా ఎన్నో గొప్ప విషయాలు తెలుసుకోవచ్చని, విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. మోత్కూర్ గ్రంథాలయం దాతల నుంచి పుస్తకాల సేకరణ, గ్రంథాలయ అభివృద్ధికి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. బీఆర్ఎస్ 1వ వార్డు అధ్యక్షుడు అన్నందాసు విద్యాసాగర్ మాతృదినోత్సవం సందర్భంగా తన తల్లి అనంత చేతుల మీదుగా గ్రంథాలయానికి రెండు ర్యాకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సెలర్లు లెంకల సుజాత, దబ్బెటి విజయ, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, పోలినేని ఆనందమ్మ ఎండి.శాహిన్ సుల్తానా, గ్రంథాలయ వైస్ చైర్మన్ పోలినేని స్వామి రాయుడు, డైరెక్టర్లు అన్నందాసు రామలింగం, దొంతోజు శ్రీనివాస్, నిలిగొండ కృష్ణ, దేవరపల్లి నర్సిరెడ్డి, లైబ్రరీ ఇంచార్జీ చిలకమర్రి బాబుచారి, కల్వల ప్రకాష్ రాయుడు, జంగ శ్రీను, కందుల విక్రాంత్, దాసరి తిరుమలేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

. మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన గిన్నాల కనకాచారి కూతురు స్వాతి వివాహానికి ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌ను ఆహ్వానించగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాసోజు శంకరమ్మను ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకొని రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో పెరిగిన జోష్

నవతెలంగాణ -తుంగతుర్తి

కర్ణాటక ఎన్నికల ఫలితాలతో తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ పెరిగిందని, రానున్న తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో రానున్న మార్పుకు నాంది అని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపిలు లోపాయికారిగా ఒక్కటేనని ఆ రెండు పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించి, కాంగ్రెస్కు పట్టం కట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 12 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యం అన్నారు.విచ్చలవిడి అవినీతి, విద్వేష పూరిత రాజకీయాల నుండి కర్ణాటకను అక్కడి ఓటర్లు కాపాడారని, తెలంగాణలో కూడా నిరంకుశ, అవినీతి రహస్య కూటమిని గద్దె దించి, పేదప్రజల కోసం నిరంతరం పాటుపడే, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ -వలిగొండ రూరల్

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని పులిగిల్ల -వీరవెల్లి గ్రామాల మధ్యన ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వెలువర్తి గ్రామానికి చెందిన కడవేరి వీరస్వామి(60) తన భార్య విజయలక్ష్మి, మనవరాలు తో తన టీవీఎస్ ఎక్సెల్ బండిమీదమీద యాదగిరిగుట్ట లోని తమ బంధువుల ఫంక్షన్ కి వెళ్తున్నాడు. పులిగిల్ల ఐకేపీ సెంటర్ వద్దకు రాగానే పులిగిల్ల వ్యవసాయ మార్కెట్లో నుండి నక్కల యాదిరెడ్డి తన పని ముగించుకొని తన టీవీఎస్ ఎక్స్ ఎల్ వాహనంతో రోడ్డుపైకి ఎక్కుతున్నాడు. రోడ్డు వెంబడి వచ్చే బండిని గమనించక ఢీకొట్టాడు. దీంతో వీరస్వామి కింద పడిపోవడంతో రోడ్డుపై పడి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేటకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అవే రేట్లు..



- పాత ధరలకే లిక్కర్ అమ్మకం
- అమలు కాని ప్రభుత్వం తగ్గించిన రేట్లు
- స్టాక్ ఉన్నంత వరకు విక్రయాలు

నవతెలంగాణ-నల్లగొండ

మద్యం ప్రియుల ఆశలు అడియాసలే అయ్యాయి. ప్రభుత్వం తగ్గించిన ధరలు ఇంకా అమలుకు నోచుకోలేదు. పాత స్టాకు ఉన్నంత వరకు బాటిల్‌పై ఉన్న ధరల లేబుల్ ప్రకారమే అమ్మకాలు చేస్తామని వ్యాపారులు చెబుతున్నారు. వేసవి కావటంతో మద్యం వ్యాపారులు ఎక్కువ మొత్తం లో స్టాక్ తెచ్చి పెట్టుకున్నారు. అది అమ్ముడుపోతేనే కొత్త స్టాకు వచ్చేది. అప్పటి వరకు పాత స్టాకుపై ఉన్న ధరలకే కొనుగోలు చేయాల్సి వస్తోందని మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. దీంతో దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించినప్పటికీ షాపుల్లో పాత ధరలకే అమ్మకాలు జరుగుతున్నాయి. మరోవైపు వర్షాలతో బీర్లకు డిమాండ్ తగ్గటంతో మద్యం వ్యాపారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

మద్యం ధరలు తగ్గించిన ప్రభుత్వం

ప్రభుత్వం మద్యం అమ్మకాల నుంచి వచ్చే ఆదాయం పైన ఆధార పడుతోంది. నల్లగొండ జిల్లాలో ఎక్సైజ్ పరిధిలో 137 వైన్ షాపులు ఉన్నాయి. ప్రభుత్వం గతంలో భారీగా మద్యం ధరలు పెంచటంతో అమ్మకాలు తగ్గాయి. ఆదాయం పడిపోతుండటంతో ప్రభుత్వం మే 5న మద్యం ధరలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఫుల్ బాటిల్‌పై రూ.40, హాఫ్ బాటిల్‌పై రూ.20, క్వార్టర్ బాటిల్‌పై రూ.10 చొప్పున ధరలను తగ్గించారు. అన్నిరకాల బ్రాండ్లపై ఇదే పద్ధతిలో రేట్లు తగ్గాయి. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. అయితే వారం రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పాత ధరలకే షాపుల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. దీంతో షాపుల వద్ద తగ్గిన ధరలకు అమ్మకాలు చేయటం లేదని మద్యం ప్రియులు వాగ్వావాదానికి దిగుతున్నారు. ప్రభుత్వం ధరలు తగ్గించినామద్యం వ్యాపారులు పాత ధరలే వసూలు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫోన్లు కూడా వెళ్లుతున్నాయి. ధరలపై సర్దిచెప్పలేక మద్యం వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు.

స్టాక్ ఉన్నంత వరకు పాత ధరలే...

మద్యం వ్యాపారులు నెలకు సరిపడా సరుకుకు ఒకేసారి ఆర్డర్ ఇస్తారు. ఏప్రిల్ 30వ తేదీనే మే నెలకు కావాల్సిన మద్యం కోసం డీడీలు చెల్లించారు. అయితే ప్రభుత్వం మే 5న మద్యం ధరలు తగ్గించింది. అప్పటికే నెలకు కావాల్సిన మద్యం పాత ధర లేబిల్‌తో ఆయా ప్రాంతాల్లోని గోదాంలోకి చేరింది. పాత ధర ప్రకారమే వ్యాపారులు ప్రభుత్వానికి డీడీలు చెల్లించారు. తమకు వచ్చిన మద్యం పూర్తిగా అమ్మిన తర్వాతే కొత్త మద్యం కోసం డీడీలు తీయ నున్నారు. జిల్లాల్లో సుమారు రూ.10 కోట్ల మద్యం స్టాక్ ఉన్నట్లు అంచనా. దీంతో దాదాపుగా ఈ నెలఖారు వరకు పాత స్టాకే విక్రయించనున్నారు. మద్యం సీసాలపై తగ్గిన ధరల కోసం రెండు వారాలు మద్యం ప్రియులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.వేసవిలో లిక్కర్ కంటే బీర్ల అమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. అయితే ఈసారి బీర్ల విక్రయాలకు వర్షాలు బ్రేక్ వేశాయి. గతేడాది ఏప్రిల్‌లో 5,80,668 బీర్ల అమ్మకాలు జరగ్గా, ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 3,95,328 బీరులను మాత్రమే విక్రయించారు. గత ఏడాది ఏప్రిల్‌తో పోల్చితే ఈ ఏడాది 1,85,340 బీర్ల అమ్మకాలు తగ్గాయి. మే లో కూడా ఇప్పటి వరకు 2లక్షల వరకు బీర్ల అమ్మకాలు మాత్రమే జరిగాయి. ఏప్రిల్, మే నెలలో కురిసిన భారీ వర్షాలకు వాతావరణం చల్లబడటం బీర్ల అమ్మకాలపై ప్రభావం చూపినట్టు వ్యాపారులు భావిస్తున్నారు. మద్యం సీసాలపై ధరలను తగ్గించిన ప్రభుత్వం బీర్లపై మాత్రం పైసా కూడా తగ్గించలేదు. మద్యం కంటే బీర్లపైన అధిక ధరలు ఉండటంతో వాటిని కొనుగోలు చేసేందుకు మద్యం ప్రియులు ఆసక్తి చూపడం లేదనే చర్చ వినిపిస్తోంది.

క్రీడాకారులు జిల్లాకు గుర్తింపు తీసుకురావాలి

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకు రావాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక 7వ వార్డులో ఖాల్సా కింగ్ టీంకు క్రీడా దుస్తులను, క్రికెట్ కిట్లను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



క్రీడలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట తరఫున టోర్నమెంట్ విజేతలుగా గెలుపొందాలన్నారు. ఇప్పటికే "ఎస్ఆర్" యువసేన ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించేలా తనవంతు ఆర్థిక సాయం చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈనెల 15 నుంచి 18 వరకు హైదరాబాదులో జరిగే ఖాల్సా సాజన్ దివాస్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ కు జిల్లా కేంద్రం నుంచి టీమ్ హాజరు కావడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్, పిడమర్తి కళ్యాణ్,కృష్ణ, ఉపేందర్, దశరథ, వెంకన్న, ఏడవ వార్డు సభ్యులు బచ్చన్ సింగ్, అమృత్ సింగ్, లక్ష్మణ్ సింగ్, కిర్‌పాల్ సింగ్ పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు ఎంపికైన దాచారం విద్యార్థి

నవతెలంగాణ- మోత్కూర్



మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బొనుగ సుధాకర్ రెడ్డి, అనిత దంపతుల కుమారుడు నిషాంత్ రెడ్డి సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో 300 మార్కులకు గాను 270 మార్కులు సాధించి తెలుగు రాష్ట్రాల్లో టాపర్‌గా నిలిచాడని ఆదివారం తల్లిదండ్రులు విలేకరులకు తెలిపారు. 6వ తరగతి ప్రవేశం కోసం ఈ పరీక్ష రాయగా ఏపీలోని విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్లో నిశాంత్ రెడ్డికి ప్రవేశం లభించింది. సైనిక్ స్కూల్‌కు ఎంపికైన విద్యార్థులు నిశాంత్ రెడ్డిని దాచారం సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి అభినందించారు.

నేడు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా అధికార యంత్రాంగం యాసంగి వరి ధాన్యం సేకరణ, కొనుగోళ్లలో నిమగ్నమై ఉనందున నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయం గమనించాలని కోరారు.



మోడీ పాలనపై తిరుగుబాటు మొదలైంది

- కర్ణాటక ఫలితాలు అందుకు సంకేతం
- తొమ్మిది రాష్ట్రాలలో అనైతికకంగా ప్రభుత్వాల ఏర్పాటు
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

ప్రధాని మోడీ పాలన పై తిరుగుబాటు మొదలైందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంత్రి జగదీష్‌రెడ్డి స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలసి విలేకరులతో మాట్లాడారు. మోడీ పాలన పై తిరుగుబాటు మొదలైందనడానికి కన్నడ నాట ప్రజలు ఇచ్చిన తీర్పే ఇందుకు నిదర్శనంగా మారిందన్నారు. అసలు తిరుగుబాటు ఎట్లా ఉంటుందో అన్న రుచిని కర్ణాటక ప్రజలు ఈ ఎన్నికల్లో మోడీకి చూపించారని తెలిపారు. తొమ్మిది రాష్ట్రలలో అనైతికంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన చరిత్ర మోడీదని విమర్శించారు. ప్రజల తీర్పును ఖాతరు చెయ్యకుండా అప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన దుర్మార్గం బీజేపీదని ఆయన మండిపడ్డారు. అందుకే కన్నడ నాట ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని ఆయన విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పేందుకు యావత్ భారతావని సన్నద్ధం అవుతున్నారని హెచ్చరించారు. విపక్ష కాంగ్రెస్ పార్టీ దివాలాకోరు స్థితికి చేరుకుందన్నారు. ప్రజలు అధికారాన్ని అప్పగించినా నిలబెట్టుకోలేని దుస్థితికి కాంగ్రెస్ పార్టీ చేరుకుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నకిరికల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీటీసీ సుంకర ధనమ్మ యాదగిరిగౌడ్, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేశంగౌడ్, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జనమైత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మదర్స్ డే సందర్భంగా జనమైత్రి ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బాలాజీ నాయక్, జనరల్ సర్జన్ డాక్టర్ల జాడి రాజు, మెడికల్ ఆఫీసర్ తులసిరామ్, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ టీ. సతీష్ కుమార్, దంత వైద్య నిపుణుల డాక్టర్ నాగు నాయక్, డాక్టర్ వికాస్‌లు వైద పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, యాదగిరి, కాసిం, పోగుల సందీప్, శ్రీనివాస్ రెడ్డి, ఫహీం, రషీద్, శేఖర్, అరవింద్, మహేష్,అనిల్, జరీన, గుడు పూరి లక్ష్మణ్, తిప్పన మట్టారెడ్డి, . కన్నెబోయిన వెంకటేశ్వర్లు, దోమకొండ సుధాకర్, నాగేశ్వరరావు. మన్నెం సత్యనారాయణ రెడ్డ, సత్యనారాయణ, కృష్ణ కాంత్‌నాయక్, కోడిరెక్క మల్లయ్య, ఇద్దయ్య, నిమ్మగడ్డ నరేందర్ బాబు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

నేడు మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జె. వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎలుగుబంటి కలకలం

- సంఘటన స్థలానికి చేరుకొని అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి జగదీష్ రెడ్డి
- ఎలుగుబంటిని పట్టుకున్న అధికారులు
- ఊపిరి పీల్చుకున్న సూర్యాపేట ప్రజలు

నవ తెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో ఎలుగుబంటి ఆదివారం హల్చల్ చేసింది.ఇంట్లోకి ప్రవేశించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పట్టణంలో డిమార్ట్ వెనకాల గల శ్రీనివాస కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనంలోకి గత శనివారం రాత్రి ప్రవేశించిదని స్థానికులు చెబుతున్నారు. ముందుగా అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న పిన్ని శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లోకి ఎలుగు బంటి ప్రవేశించిది. ఇంట్లో ఉన్న వారు చూసి భయాందోళనకు గురై కేకలు వేశారు.దాదాపుగా ఇక్కడే కొన్ని గంటల వరకు ఎలుగుబంటి నివాస ప్రాంతంలో ఉరుకులు పరుగులు పెట్టింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో ఎలుగుబంటి ఆ ప్రాంతం నుండి పక్కనే ఉన్న గుండగని రాములు ఇంట్లోకి ఎలుగుబంటి ప్రవేశించింది.ఇక్కడే నిర్మాణం లో ఉన్న ఇంటిలో గల బాత్ రూమ్ లోకి దూరింది.కాగా కొంతమంది బాత్ రూమ్ కు అడ్డంగా కట్టెల తడక ను ఉంచి బయటకు రాకుండా చేశారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు,అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఎలుగు బంటి ని రెస్క్యూ చేయడానికి ఐదు గంటలుగా సాయంత్రం వరకు ఫారెస్ట్, పోలీసు అధికారులు శ్రమించారు. ఈ క్రమంలో మంత్రి జగదీష్ రెడ్డి రెస్క్యూ ఆపరేషన్ ను దగ్గరుండి పర్యవేక్షించారు.త్వరగా ఎలుగుబంటి రెస్క్యూ చేసి తెస్కుకెళ్ళాలని అధికారుల ను ఆదేశించారు.ఈ మేరకు అధికారులు 6 గంటల రెస్క్యూ టీం శ్రమించి ఎట్టకేలకు ఎలుగుబంటిని బంధించారు.బంధించిన ఎలుగుబంటిని చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇదిలావుండగా ఎంతో బిజీబిజీగా ఉండే జిల్లా కేంద్రంలోకి ఎలుగుబంటి ఎలా ప్రవేశించిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా కొంతమంది మాత్రం అర్వపల్లి లేక ఉంద్రుగొండ గుట్టల నుండి పట్టణంలోకి వచ్చి ఉంటుందని పేర్కొంటున్నారు. కాగా ఇంకొందరు మాత్రం ఎలుగుబంటి ని అక్రమంగా రవాణా చేస్తున్న క్రమంలో హైవే పై తప్పించుకొని పట్టణంలోకి ప్రవేశించి ఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా నిత్యం రద్దీగా ఉండే జిల్లా కేంద్రంలోకి ఎలుగుబంటి రావడం చర్చనీయాంశంగా మారింది.



హనుమాన్ సేవలో గుత్తా అమిత్‌రెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై గల శ్రీ అంజనేయ స్వామి దేవస్థానంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను, అడ్డంకులను అధిగమించే ధైర్యాన్ని ఇవ్వడానికి హనుమాన్ ఎల్లప్పుడూ మనతో ఉండాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమిత్‌రెడ్డితోపాటు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తాటి చెట్టు మీద నుంచి జారి పడగా వ్యక్తికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం మిర్యాలగూడ మండలం పరిధిలోని తక్కెళ్ళ పాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గబ్బిలాల శంకర్‌గౌడ్ అనే గీత కార్మికుడు కల్లు గీసేందుకు ఆదివారం తాటి చెట్టు ఎక్కగా ప్రమాద వశత్తు జారి చెట్టుపై నుంచి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో శంకర్‌గౌడ్‌కి చేయి పక్కటి ఎముకలు విరిగినట్లు తెలిపారు. బాధితుని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్ కోరారు.

నందికొండలో రెండు గ్రూపులుగా బీఆర్ఎస్ క్యాడర్

- ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ
- చైర్‌పర్సన్ ఏకపక్ష నిర్ణయాలే కారణమంటున్న కౌన్సిలర్లు
- ఒకరిపై ఒకరు విమర్శలు
- ఇతర పార్టీ నుండి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు
- కావాలనే బురదజల్లే ప్రయత్నం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ రూలింగ్ పార్టీ లీడర్ల మధ్య ఇన్నాళ్లు సైలెంట్‌గా నడిచిన గ్రూపు రాజకీయాలు ఇప్పుడు రచ్చకెక్కుతున్నాయి. ఏప్రిల్ 8 వ తేదీన ఆత్మీయ సమ్మేళనంను నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి ఏకంగా 7మంది కౌన్సిలర్లు హజారుకాలేదు. దీంతో కౌన్సిలర్లు సమావేశానికి రాకపోవడంతో నందికొండలో హాట్ టాపిక్‌గా మారింది. అదే విధంగా ఈనెల 9వ తేదీన నందికొండ మున్సిపాలిటీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని నందికొండ బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. బహిరంగంగానే మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష రెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలకు మేం మద్దతు ఇవ్వలేమని, వార్డులలో పేర్కొన్న సమస్యలపై ఎలాంటి సమీక్ష నిర్వహించకుండా ఏకపక్ష నిర్ణయాలతో ఇష్టం వచ్చినట్లుగా (వారికి ఆర్థికంగా ప్రయోజనం ఉన్నా) ప్రియంబుల్స్‌ని రెడీ చేసి ఎజెండా అంశంలో పొందుపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అభివృద్ధి పనులకు సహకరించని చైర్‌పర్సన్, కమిషనర్‌పై అసహనం వ్యక్తం చేసి సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. ఇప్పటికే చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టిన కూడా తీరు మారలేదని అసహనం వ్యక్తం చేశారు. వీటన్నిటిని నిశ్శబ్దంగా గమనిస్తున్న క్యాడర్ అసలు ఎంజరుగుతుందో తెలియక పార్టీ క్యాడర్ తలలు పట్టుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ మా నాయకుడికే అంటూ.. కాదు మా నాయకుడికే అంటూ పలువురు గులాబీ నేతలు ఎమ్మెల్యే భగత్ వర్సెస్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి రెండు వర్గాలుగా చీలి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. నందికొండలో సిట్టింగ్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. నందికొండలో బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు



అగ్గిలా రాజుకుంటుందని రాజకీయ విశ్లేషకులు గుసగుసలాడుకుంటున్నారు. ఈక్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలకే ప్రత్యర్థులుగా మారుతున్నారు. దీంతో ఎక్కడికక్కడ రెండు వర్గాలుగా చీలిపోతున్న క్యాడర్ పరస్పరం బురదజల్లుకుంటున్నారు.

చైర్మెన్ వర్సెస్ కౌన్సిలర్ల మధ్య కొనసాగుతున్న కోల్డ్ వార్

నందికొండ మున్సిపాలిటీలోని 12వార్డులకు గాను 9 వార్డులు అధికార పార్టీ కౌన్సిలర్లు కాగా ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కాగా రెండవ వార్డు కౌన్సిలర్ సత్తెమ్మ హఠాత్మరణంతో ఖాళీ అయింది. మొదట్లో చైర్‌పర్సన్‌కు కౌన్సిలర్లు సహకరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. ఆతరువాత మొదలైంది అసలైన లొల్లి. మున్సిపాలిటీలోని నిధులు చైర్‌పర్సన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో చైర్ పర్సన్‌ను మార్చాలనే ఉద్దేశంతో కొందరు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఒకటై ఆవిశ్వా తీర్మానం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. కాగా ఏప్రిల్ 8న ఆత్మీయ సమావేశం నిర్వహించినప్పటికీ కౌన్సిలర్లు రాకపోవడంతో నందికొండ పట్టణంలో చర్చనీయంగా మారింది. కొందరు కౌన్సిలర్లు ఆహ్వానం లేదని అంటుంటే, ఇంకొకరు ఎన్ని సార్లు విన్నవించినా ఎమ్మెల్యే మా వార్డును అభివృద్ధి పట్టించుకోలేదని అందుకే హాజరు కాలేదని అంటుండటం విశేషం. ఇటీవల నందికొండలో వేసిన అంతర్గత రోడ్ల విషయంలోను ఎమ్మెల్యే అనుయాయులకే కేటాయించడం జరుగుతుందని కోటిరెడ్డి వర్గం నాయకులు ఆరోపిస్తున్నారు. ఏదీ ఎమైనప్పటికి నందికొండ మున్సిపాలిటీలో చైర్ పర్సన్ వర్సెస్ కౌన్సిలర్లుగా సాగుతున్న కోల్డ్ వార్ ఏ పరిణామాలకు దారి తీస్తోందో తెలియాలంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.

కావాలనే బురదజల్లే ప్రయత్నం...

చైర్‌పర్సన్ అనూషరెడ్డి



ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నామని, కావాలని ఎమ్మెల్యే నోముల భగత్ నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. నాగార్జున సాగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర ప్రోగ్రామని అందరికీ సమాచారం అందించాం. కావాలని కొంతమంది కౌన్సిలర్లు సమాచారం ఇవ్వలేదని తెలపటం భావ్యం కాదు. నందికొండ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం మొదట ఒకటో వార్డు నుండి చేపట్టి అన్ని వార్డులలో పూర్తి చేస్తున్నాం. సీసీ రోడ్ల నిర్మాణం ఒక్క రెండు చోట్ల చిన్నచిన్న విధుల్లో ఆగిన నిర్మాణం చేపడుతున్నాం. ప్రతిపాదనల్లో ఉన్న సమస్యలు తెలపకుండా ఈలాంటి నిందలు వేయడం సబబు కాదు. అభివృద్ధి ఎక్కడ జరగలేదు. అన్ని వార్డులు అభివృద్ధి జరుగుతుంది.నందికొండలో జరుగుతున్న అభివృద్ధి ఏ మున్సిపాలిటీలో జరగటం లేదని అన్ని కౌన్సిలర్ల ఆధ్వర్యంలోనే జరుగుతుందని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి.

ఎమ్మెల్యే, చైరపర్సన్ ఒట్టేద్దు పోకడలే కారణం

కౌన్సిలర్ రమేష్



శాసనసభ్యులు నోముల భగత్, చైర్ పర్సన్ కర్ణ అనూషరెడ్డి ఒంటెద్దు పోకడల వల్లనే కౌన్సిలర్లను పట్టించుకోకుండా కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి వచ్చిన నాయకులకే పెద్ద పీట వేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలలో ఎన్నడు మమ్మల్ని పట్టించుకోలేదు. పార్టీ ఆవిర్భావం నుంచి నుంచి కష్టపడి పనిచేస్తున్నాం. అలాంటి మాకు కాకుండా కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వాళ్ళకి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారు. బై ఎలక్షన్లలో కష్టపడి నోముల భగత్ కు హిల్ కాలనీలో 300 పైగా మెజార్టీని తీసుకువచ్చాం. ఇంత కష్టపడి పార్టీని గెలిపించుకున్న వారిని పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మాకు నచ్చలేదు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేయాలి

- మిల్లర్లు రైతులకు సహకరించాలి
- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



నవతెలంగాణ-దేవరకొండ

కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం త్వరితంగా సేకరణ చేసి మిల్లులకు పంపించాలని దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ఆదేశించారు. ఆదివారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి దేవరకొండ ఆర్డీఓ, డీఎస్పీ, పౌర సరఫరాల అధికారులు, సహకార శాఖ అధికారి, మిల్లర్‌లు, తహశీల్దార్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ డీటీలు, కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలతో సమావేశం జరిపి దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ధాన్యం సేకరణపై సమీక్షించారు. దేవరకొండ నియోజవర్గం వెనుక బడిన ప్రాంతామని, సాగు నీరు సమృద్ధిగా లభ్యంతో ఈ సంవత్సరం ధాన్యం ఎక్కువగా సాగు చేయడం, దిగుమతి పెరిగిందని, మిల్లర్‌లు రైతులకు సహకరించాలని, కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల చేయాలన్నారు. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి మిల్లును ధాన్యం అన్ లోడింగ్ పై సమీక్షించారు. దేవరకొండ నియోజక వర్గ పరిధిలో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు రవాణా కాంట్రాక్టర్ ప్రతి రోజూ 85 నుండి 100 లారీలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న 10 రైస్ మిల్లులు ప్రతి రోజూ 10 లారీలు ధాన్యం తీసుకొని దించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కొనుగోళ్ల ప్రారంభమైన నెల రోజుల్లోనే 57,900 మంది రైతుల నుండి 4,52,007 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు, కొనుగోలు కేంద్రాలకు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనాతో ప్రణాలికబద్ధంగా 75 శాతం కొనుగోళ్ల పూర్తి చేసినట్లు, రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు చేసిన ధాన్యంలో నల్గొండ జిల్లా 25 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆర్డీఓ, తహశీల్దార్ లు, పౌర సరఫరాల డీటీలు, పోలీస్‌శాఖ అధికారులు సమన్వయంతో ధాన్యం లారీలు మిల్లు వద్ద అన్ లోడింగ్ చేయించాలని సూచించారు. మిల్లర్‌లు, కాంట్రాక్టర్‌లు సహకరించాలని, 10 రోజుల్లో కొను గోళ్ళు పూర్తి అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గోపిరాంనాయక్, డీఎస్పీ ఎం.నాగేశ్వర్ రావు, పౌర సరఫరాల డీఎం డీ.నాగేశ్వర్‌రావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన

- సరస్వతి పుత్రులకు అండగా ఉంటాం..
- ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశం
- టెన్త్, ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందన



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పేదరికం జయించి, లక్ష్య సాధన కోసం విద్యారంగంలో రాణిస్తున్న సరస్వతి పుత్రులకు అండగా ఉంటామని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మెన్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. నవతెలంగాణ దినపత్రికలో సరస్వతీపుత్రులకు సహాయం చేయరూ అనే శీర్షికతో శనివారం ప్రచురితమైన కథనానికి స్పందించిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మండల కేంద్రంలో ఆదివారం పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో రాణిస్తున్న నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మట్టిపల్లి మనిష ఇంటర్ ప్రథమ సంవత్సరంలో (ఎంపీసీ) 449, కోమటి మనోజ్ 442, లకు, చిన్ననారయణపురం గ్రామానికి చెందిన గుండెబోయిన అక్షయ పదోవ తరగతిలో 9.5 ఉత్తీర్ణత సాధించగా వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు చదువులలో అధిక మార్కులు సాధించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం తన వంతుగా సహయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొండల్ వాయి సర్పంచ్ బింగి కొండయ్య, స్ఫూర్తి జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీశైలం, మల్లేశం, బి ఆర్ఎస్ నాయకులు వేముల నరసింహ, గాయం శ్యాంసుందర్ రెడ్డి, మట్టిపల్లి శ్రీనివాస్, బింగి మహేష్, మాదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొమ్ము సాంబయ్య ఇటివలే ప్రమాదవశాత్తు రోడ్ ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల వారికీ మంజూరు అయిన బీఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా 2 లక్షల రూపాయల చెక్కును ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో కలిసి వారి కుటుంబ సభ్యులు అయిన కొమ్ము మాధవికి శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, సర్పంచ్‌లు బారేడ్డి అశోక్‌రెడ్డి, మాలావత్ రవీందర్‌నాయక్, వీరయ్య, మాచర్ల అంజయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెలించుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులు



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో వెలిసిన మహిమాన్విత శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయంలో విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దంపతులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆలయంలో జరిగిన హనుమన్‌జయంతి ఉత్సవాలలో బాగంగా మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీతా జగదీష్‌రెడ్డి, తనయుడు వేమన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించిన మీదట భక్తఆంజనేయ స్వామికి మొక్కులు చెలించుకున్న మంత్రి జగదీష్ రెడ్డి దంపతులకు అంతకు ముందు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, చిట్యాల పట్టణ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కులం సునీత వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌ల వెంట పశువులను తిరగకుండా చూడాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైల్వే ట్రాక్‌ల వెంట పశువులను తిరగకుండారైతులు చూసుకోవాలని రైల్వే ఏఎస్ఐ హుస్సేన్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ మండలం టీకాయ తండాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచ్ మంగనాయక్ తండాలోని ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

మామిళ్ల రాజేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ మామిళ్ళ రాజేందర్ జన్మదినోత్సవాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓఎస్ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీఎన్జీవోఎస్ నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి ఉద్యోగులకు 61 సంవత్సరాల వయో పరిమితి పెంపు, 30 శాతం ఫిట్మెంట్ మొదలగు లాభాలను చేకూర్చిన గొప్ప వ్యక్తి మామిళ్ల రజేందర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రవణ్ కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, సహాధ్యక్షులు కే.దయాకర్‌రావు, కోశాధికారి మేడి జయరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, వెల్లంకి మాధవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి సావేరాబేగం, పశుసంవర్ధక శాఖ ఎంప్లాయిస్ అధ్యక్షులు దీరావత్ సైదులు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కే.రవి కిరణ్, పట్టణ కోశాధికారి భీమనపల్లి దుర్గయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వర చారి, జిల్లా సహాయ కార్యదర్శి వంగూరు భాస్కర్, యూనెస్, రవీనా తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి సమస్యను పరిష్కరించండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు పద్మశాలి నగర్‌లో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం పద్మశాలి నగర్ ప్రజలను కలిసి మంచినీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా నల్ల నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించి కాలనీ ప్రజల దాహార్తి తీర్చాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీకి ఫోన్ చేసి కోరారు. పరిష్కరించకపోతే కాలనీ వాసులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కాలనీవాసులు ఉన్నారు.

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గోరింకలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాజుల శ్రీను కుమారుడు మదన్ సాయి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ప్రమాద బాధితుని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, గన్నపురెడ్డి బిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్ జాజుల నాగయ్య గౌడ్, పల్ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ నాయకుడు ఆవుల వేణు, కొంగలి అంజయ్య, సామరాంరెడ్డి, సామ వెంకట్ రెడ్డి, లింగయ్య, కుంచం సోమయ్య పాల్గొన్నారు.



పేదింటి పెండ్లికూతురికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన జంగాల దేవులమ్మ ఎల్లయ్యల కుమార్తె కోటేశ్వరి పేద కుటుంబం కావడంతో కుమార్తె కోటేశ్వరి వివాహం ఆదివారం చింతకుంట్ల గ్రామంలో నిర్వహించారు. ఇది గమనించిన గ్రామ ఉపసర్పంచ్ ఏకుల సురేష్ తమవంతు సాయంగా తోటి బంధు మిత్రులతో, ప్రజా నాయకులు, నాయకులతో కలిసి అరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పెళ్లికూతురు తల్లికి అందజేశారు. పెళ్లికూరి తండ్రి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో పెళ్లి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి బి .వెంకటయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు, యాకోబు, సుందరయ్య, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు గజ్జెలు, బేరీలు అందజేత

నవతెంగాణ-నూతనకల్

మండల పరిధిలోని యడవల్లి గ్రామ ఏటి ఒడ్డున నేటి నుండి రెండు రోజులపాటు జరిగే గంగాదేవి జాతరను పురస్కరించుకొని ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు గ్రామానికి చెందిన యాదవ కుటుంబాలకు 60 జతల కాళ్ళ గజ్జెలు, ఒక జత బేరీలు, ఒక జత తాళాలు విరాళంగా అందజేసీ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏర్పుల నరేష్, రైతుబంధు కోఆర్డినేటర్ తూముల నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు మెంబర్స్ గాజుల ఉపేందర్, భయ్యలింగయ్య, పెద్ద గొల్ల బయ్య సైదులు, యాదవ సంఘం అధ్యక్షులు భయ్య గంగయ్య, జటంగి కృష్ణ, ఆకేటి కృష్ణ, దుండిగళ వెంకన్న, వెంకటేశ్వర్లు,ముత్తయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వ్యవసాయ కార్యాలయం



నవతెలంగాణ-చండూరు

రైతును రాజు చేయాలని లక్ష్యంతో పని చేస్తున్న వ్యవసాయ అధికారులకు శిథిలా వస్తాకు చేరిన కార్యాలయంలో పనిచేయాల్సి పరిస్థితి ఏర్పడింది. చండూరు మండలం వ్యవసాయ అధికారి కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గత నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి మరమత్తులకు నోచుకోకపోవడం విశేషం. కార్యాలయం లోపలి భాగం పూర్తిగా కృంగిపోయి పాములకు ఆవాసంగా మారింది. మెట్లు పునాది కూడా పూర్తిగా పగుళ్ల పట్టాయి. అయినప్పటికీ అధికారులు బిక్కుబిక్కు మంటూ ఇక్కడి నుండి తమ విధులు నిర్వహిస్తున్నారు. మరమ్మతులు చేయాలని వ్యవసాయ అధికారులపై పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదు. ఇప్పటికైనా మరమ్మతులు చేయాలని, సొంత భవనం నిర్మించాలని రైతులకు కోరుతున్నారు. ఈ కార్యాలయం గతంలో వ్యవసాయ మార్కెట్లో పశువుల ఆసుపత్రి పక్కన ఒక గదిలో కొనసాగేది. అక్కడ స్థలం సరిపోలేదని ఎంపీడీవో కార్యాలయంలోకి అప్పటి గృహం నిర్మాణశాఖ కార్యాలకు మార్చారు.

ఎస్సై అనిల్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- ఎస్సై అనిల్ సస్పెన్షన్ను ఎత్తివేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్సై అనిల్‌కుమార్‌ను వెంటనే వీదులోకి తీసుకోవాలని, అతనిపై పెట్టిన సస్పెషన్ వేటును ఎత్తివేయాలని పట్టణ యాదవ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నిబోయిన శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘం భవనంలో విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల రూరల్ ఎస్సైగా పనిచేస్తున్న అనిల్‌ను సస్పెండ్ చేయడం బాధాకరమైన విషయమని, ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ జరిగిన విషయంపై ఎటువంటి విచారణ లేకుండానే సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం అట్టి సస్పెన్షన్ను ఎత్తివేయకపోతే యాదవ సంఘం అంతా ఒకటై ప్రభుత్వం సస్పెన్షన్ ఎత్తేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రచార కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు గుడిపాటి వెంకటేశ్వర్లు, జవ్వాజి సత్యనారాయణ యాదవ్, యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు చిమట యర్రయ్య యాదవ్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగుల బిక్షం , గౌరవాధ్యక్షులు బచ్చనబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువజన నాయకుడుకి నివాళి



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు వసుపరి అంజి అనారోగ్యం కారణంగా ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ సందర్భంగా మృతదేహనికి ఎంపీటీసీ సిలువేరు విష్ణు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ విష్ణు 5000 రూపాయలు, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి పంపిన 5000 రూపాయలు మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంజి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, సిరగోని రవి యాదవ్,అంబళ్ళ రవిగౌడ్, గొరిగ రమేష్, సిరగొని శంకర్, గొడ్డటి నరసింహ, నడిమింటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని కొత్తదోన బండ తాండలో నిరుపేద కుటుంబాలకు పులిచింతల అసిస్టెంట్ ఇంజనీర్ బానోతు శ్రీనునాయక్ ఆదివారం ఒకనెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో బానోతు బాలు, బానోతు రామారావు, బానోతు శంకర్, ధరావతు రెడ్యా ధరావత్ ప్రసాద్, బానోత్ అనిల్, ధరావత్ మాంగు, ధరావత్ రమేష్, బానోతు హేమ, భూక్య వెంకటేశ్వర్లు, బానోతు మోహన్ లాల్, ధరావత్ నరసింహ పాల్గొన్నారు.

సమ్మె వదిలి విధుల్లో చేరిన జేపీఎస్‌లు

నవతెలంగాణ-కోదాడరూరల్



గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న జేపీఎస్, ఓపిఎస్‌లు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావుకు విధులకు హాజరవుతామని మేమోరాండం ద్వారా ఆదివారం విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటనారాయణ, నాగలక్ష్మి, ఉపేందర్, సైదులు ,ఫాతిమా, వీరబాబు, స్వాతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష పార్టీల ఒత్తిడితోనే ఉపాధి చట్టం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల



వామపక్ష పార్టీల ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ప్రయత్నిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ఆరోపించారు. ఆదివారం కృష్ణానగర్‌లో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఈ చట్టాన్ని కేంద్రంలో అధికారం ఉన్న మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ కుదిస్తుందని విమర్శించారు. ఈ చట్టంలో పేద వ్యవసాయ కూలీలకు అనేక సౌకర్యాలు ఉంటే ఆ చట్టంలో ఉన్న అంశాలను సవరించి వ్యవసాయ కూలీలకు సౌకర్యాలు లేకుండా చట్టానికి ఉరివేస్తున్నారని ఆరోపించారు. కాకులను కొట్టి గద్దలకు పెట్టే చందంగా ఉపాధి హామీ చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల దోచిపెడుతున్నారని మండిపడ్డారు. మోడీ సర్కారు చట్టంలో తీసుకువచ్చిన సవరణల ఫలితంగా క్షేత్రస్థాయిలో కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయంలో యంత్రాలు ప్రవేశించటంతో కూలీలకు పనులు లేక వలసలు పోతున్నారని చెప్పారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు రోజుకు 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్న అంశాల ఆధారంగా సౌకర్యాలు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమన్న, జానయ్య, జిల్లా ఆరే రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, లక్ష్మమ్మ, దాసరి శీను తదితరులు పాల్గొన్నారు.

లింగాల ప్రాంగణ ద్వారానికి మంత్రి శంకుస్థాపన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని లింగాల గ్రామ క్రాస్ రోడ్డు వద్ద గ్రామానికి చెందిన దాచేపల్లి పెద్దవెంకయ్య-లింగమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు దాచేపల్లి సుధాకర్ చేపడుతున్న లింగాల గ్రామ ప్రాంగణ ద్వారానికి ఆదివారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పురోహితులు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, సర్పంచ్ మామిడి వెంకన్న, పిఎసిఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, నాయకులు రణపంగ సైదులు, నల్లపు రామ్మూర్తి, ఏసురాజు దుర్గయ్య, మామిడి నవీన్, మామిడి శోభన్, రణపంగ దుర్గయ్య, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

తేమ సాకుతో రెండు కేజీలు లూటీ

- పీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి
- రైతులతో కలిసి ఎండలో ధర్నా

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ సాకుతో రైతులను మోసం చేస్తు రెండు కేజీల ధాన్యం లూటీ చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. నారాయణగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, పాలకులు కాంటాలను వేగవంతం చేసి తరలిస్తున్నామన్నది క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని, గత నాలుగు రోజులుగా తేమ సాకుతో కాంటాలు వేయడం లేదన్నారు. బస్తాకు రెండు కేజీలు కటింగ్ చేస్తున్నారని పిఎసిఎస్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. చరవాణి ద్వారా కలెక్టర్ హామీతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గద్దల నాగరాజు, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, మండలి పిచ్చయ్య, శ్రీరాములు, గొర్ల అంజయ్య, మామిడి శ్రీనివాస్, వెంకన్న, రవి, సత్యం, రాజు, వెంకటేశ్వర్లు, షేక్ జానీ, రంగారెడ్డి, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు...



- వేరువేరుగా సంబరాలు
- అయోమయంలో కార్యకర్తలు, నాయకులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇదేమి చోద్యమో గాని అధికార పార్టీలో వర్గ పోరు ఉంటుంది కానీ ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఉండటం ఏంటి అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో శనివారం రంగా థియేటర్ చౌరస్తాలో జరిగిన సంఘటన చూస్తే అర్థమవుతుంది. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పట్టణంలో రంగా థియేటర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా టపాసులు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమం అయిపోయిన అనంతరం అదే ప్రదేశానికి భారీ బైక్ ర్యాలీతో రేవంత్‌రెడ్డి వర్గం పందిరి నాగిరెడ్డి రావడం టపాసులు కాల్చడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితితో అక్కడున్న కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. అధికార పార్టీని ఎలా ఓడించాలోనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చూస్తుంటే ఇక్కడ మాత్రం వర్గపోరుతో కుదేలు అయ్యేలా ఉంది. ఎవరిని అడిగినా తమకే ఎమ్మెల్యే టికెట్ వస్తది అని చెబుతున్నారని పట్టణ ప్రజలు



చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ వర్గ పోరుతో ఇతర పార్టీలకు కలిసి వస్తుందని వినికి బాగానే వినిపిస్తుంది.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మ(రి)కుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోతు సోమి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆశీర్వదించారు. పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జలాల్పురం గ్రామానికి చెందిన కెలిశెట్టి మొగులయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను, శుభమస్తు ఫంక్షన్ హాల్లో మార్కెట్ డైరెక్టర్ సామ ఆంజనేయులు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలో బి ఆర్ ఎస్ యూత్ నాయకులు అశోక్ నూతనంగా ఏర్పాటు చేసిన చికెన్ సెంటర్ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నాయకులు ఇమ్మడి సోమ నరసయ్య, సామా ఆంజనేయులు, దూపటి రవీందర్, నరోత్తం రెడ్డి, సందీప్ నేత సర్పంచ్ దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- తుంగతుర్తి

బీఎస్ఎఫ్‌మాదిగ జేఏసి వ్యవస్థాపకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సంతోష్ హాస్పిటల్ నందు మాదిగ జేఏసి కార్యదర్శి మిట్టగడుపుల రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,రోగులకు పాలు,పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు.డాక్టర్ పిడమర్తి రవి మునుముందు ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని,ఏ పదవిలో ఉన్నా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సమస్యలపై అనునిత్యం పోరాటం చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని, బీసీ కుల గణన చేపట్టి,దాని ప్రకారం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాదిగ జేఏసీ నాయకులు ఇమ్మడి ప్రభాకర్,రంజిత్,ప్రవీణ్,శంకర్,గణపతి తదితరులు పాల్గొన్నారు.

సుమన్ యువసేన సేవలు అభినందనీయం

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



సమాజ సేవలో సుమన్ యువసేన సేవలు అభినందనీయమని జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు గండూరి కృపాకర్ చల్లా లక్ష్మి కాంత్‌లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద హనుమాన్ జయంతి, మాతృ దినోత్సవ సందర్భంగా వ్యాపారవేత్త దోగుపర్తి ప్రవీణ్ కుమార్ అనిత ల పెళ్లిరోజు సందర్భంగా వారు సహకారంతో పేద ప్రజలకు బాటసారులకు పులిహోర పంపిణీ చేశారు.మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుమన్ యువసేన చలివేంద్రంలో సుమన్ యువసేన సభ్యులు పాలవరపు నరసింహారావు రాజేష్ లు తన తల్లి అరుణ జ్ఞాపకార్థం బాటసారులకు పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థం మాతృ దినోత్సవ సందర్భంగా పేద ప్రజలకు మండుటెండలో మజ్జిగ అన్నం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన చలివేంద్ర నిర్వాహకులు గోపారపు రాజు, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మీప్రసాద్, కర్నాటి రంగయ్య, యామ కిరణ్, కర్నాటి నరసింహారావు, పాలవరపు కృష్ణమూర్తి,పాలవరపు రాజేష్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు ఆదివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆలయాన్ని సందర్శించగా పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ మున్సిపల్ కేంద్రంలో అల్లాడి సోమేశ్వర్ నూతనంగా ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి షాపింగ్ మాల్ ను ఎమ్మెల్యే కిశోర్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోష్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మమ్మయాదయ్య, మోత్కూర్ మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కొండా సొంమల్లు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, కొల్లు శంకర్, దేవర శ్రీశైలం పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ-తిరుమలగిరి



మండలంలో కేఆర్‌కే తండ గ్రామంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి దేవత గుడి నిర్మాణానికి ఆదివారం రూ.10,116 అందజేసిన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు అందజేశారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లకావత్ శ్రీను, మాజీ సర్పంచ్ లకావత్ సోమ్లా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లాకావత్ సైదా, లాకావత్ బద్రు, లాకావత్ నిమ్మ, లాకావత్ సామి, లాకావత్ సోమ్లా, లాకావత్ పోల్ సింగ్, భూక్య బీమా, లకావత్ వెంకన్న శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

యువతకు అండగా ఏఐవైఎఫ్



- యువతను ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధం కావాలి

నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

యువతకు అండగా అఖిల భారత యువజన సమాఖ్య ఎల్లప్పుడూ ఉంటుందని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా యువతను ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జెండాను ఎగురవేసిన అనంతరం జిల్లా కేంద్రంలోని ఆదివారం కామ్రేడ్ ధర్మభిక్షం కార్యాలయంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి బి.పి.నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య ద్వితీయ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయినా యువతను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్, సుఖ్ దేవ్ ,రాజ్ గురు వంటి అనేకమంది మహనీయులు ప్రాణాలు తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్య ఉద్యమ లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఇలాంటి వారిని యువత స్ఫూర్తి గా తీసుకోవాలని పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి వలనే యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి పెడదారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల అవలంబిస్తున్న యువజన, విద్యా ,వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని కోరారు. దేశ అభివృద్ధి లో యువత పాత్ర కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలుకల శ్రీనివాస్, కార్యదర్శి చేపూరి కొండల్,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ,ఏఐవైఎఫ్ మాజీ నాయకులు ఖమ్మం పాటి రాము ,ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, పాషా,తదితరులు పాల్గొన్నారు.



శివాలయ పైకప్పు నిర్మాణం చేపట్టిన గ్రామస్తులు

అనంతగిరి :మండలంలోని మొగలాయి కోట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి పైకప్పు నిర్మాణాని గ్రామస్తులు ఆదివారం చేపట్టారు. శివాలయ పైకప్పు బండను పాలేరు వాగు వద్ద 108 బిందెలతో జలాభిషేకం నిర్వహించి డప్పు వాద్యాలతో, భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేసి గర్భగుడి పైకప్పు నిర్మాణం చేశారు. అదేవిధంగా కిష్టాపురం గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి రాష్ట్ర నాయకుడు తూమాటి ఉపేందర్‌రెడ్డి శివాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల్ని ప్రకటించాడు. దానిలో భాగంగా శనివారం ఆలయ కమిటీ సభ్యులకు లక్ష ఇరవై వేలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వట్టికూటి శ్రీను మృతి బాధాకరం



నవతెలంగాణ-కోదాడరూరల్

కార్మికులు వట్టికూటి శ్రీను మృతి బాధాకరమని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ సంపేట ఉపేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తొగర్రయి గ్రామానికి చెందిన వట్టికుటి శ్రీను అనే గీత కార్మికుడు శనివారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడి మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆదివారం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కోదాడ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ సంపేట ఉపేందర్‌గౌడ్ వారి గ్రామానికి వెళ్లి భౌతికయాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డీ.లక్ష్మీనారాయణ, బాలేబోయిన వెంకయ్య, కొండలు, బాలేబోయిన వీరబాబు, ఉపేందర్, శ్రీను, రాములు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాప్టిస్ట్ చర్చిలో మాతృ మూర్తుల దినోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ వీ.యేసయ్య ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ఏసయ్య మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తల్లి మనసును కలిగి ఉండాలని వృద్ధ వయసులో తల్లిని నిర్లక్ష్యము చేయకుండా చూడాలని అన్నారు. అనంతరం టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సంఘస్తులందరూ మున్సిపాలిటీ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యురాలు కో ఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, గిరిజన టీచర్స్ యూనియన్ బానోతు జగ్గు నాయక్, ఎల్ఐసి ఆఫీసర్ కె వి ప్రసాద్ బాబు, కళ్యాణ బాబు, లలిత, మోజస్, మేరమ్మ భాగ్యశ్రీ, ప్రమీల, సువార్త,బద్రీనాథ్, జావలి, హారిక, బన్నీ, అభిషేక్, ప్రణీత్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న దేవాలయం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 30న వేద పండితుల ఆధ్వర్యంలో మండలంలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించి ప్రారంభం కానున్న శ్రీ సీతారామచంద్ర, దుర్గా, మహేశ్వర దేవాలయము ప్రారంభోత్సవానికి ముస్తాబవుతోంది. ప్రారంభోత్సవంలో భాగంగా 30వ తేదీన దేవతామూర్తుల విగ్రహాలకు జలాభిషేకం, స్వామి వారి విగ్రహాలు, శివలింగం గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించనున్నట్లు, 31న విఘ్నేశ్వర, అగ్ని హోమం, దేవతామూర్తుల విగ్రహాల శివలింగము ప్రతిష్టాపన జూన్ ఒకటవ తేదీన ధ్వజస్తంభము అంగరంగ వైభవంగా ప్రతిష్టించబడనున్నట్లు సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు తెలిపారు. విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభ మహోత్సవమునకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

మఠంపల్లి:తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజీనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని అవరేణికుంట తాండలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవింద నాయక్, నాగునాయక్, నాయకులు రామిశెట్టి అప్పారావు, హనుమా నాయక్, సయ్యద్ కరీం, పున్నానాయక్, బాలకృష్ణ నాయక్, పాండు నాయక్, కొండా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

మఠంపల్లి:మండలంలోని పెదవీడులో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలస్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ఎస్సై ఇరుగు రవి ప్రారంభించారు. ఈపోటీలను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఆరుజట్లకు నగదు బహుమతులు, ప్రత్యేక బహుమతులు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల ప్రారంభంలో ఎంపీటీసీ కుందూరు వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా కాంగ్రెస్ సంబరాలు

ఆలేరురూరల్ : కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో మండలంలోని శారాజపేట గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కిష్టయ్య, సీనియర్ నాయకులు శేఖర్, శ్రీను, సిద్దులు, బిక్షపతి, రాజు ,వెంకటేష్, దశరథ, అంజయ్య, కృష్ణ ,లాలూ ప్రసాద్ ,శ్రీశైలం ,రాజు, మహేందర్ ,సాయి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

మహిళల పట్ల సభ్యకరంగా వ్యవహరిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సీత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం మండలంలోని మందనపల్లి పీఓడబ్ల్యు,ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంచేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ ని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ,నాయకులు ఉమా. పద్మ ,రమ, సుగుణ, లక్ష్మీ, మల్లమ్మ ,సింధు ,సంజన, సుజాత ,బిక్షపతి, అంజయ్య ,సత్యనారాయణ ,యాదగిరి ,రమేష్, రామచంద్రయ్య ,ఉదయ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

వివాహ వేడుకలకు హాజరైన సీపీ(ఐ)ఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ -వలిగొండరూరల్

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వ్యక్తిగత సహాయకుడు వలిగొండ మండలం వర్కట్‌పల్లి గ్రామానికి చెందిన మీసాల బాబు-చైతన్యల వివాహం నేలపట్ల రాయల్ గార్డెన్లో జరిగింది.ఈ వివాహానికి చెరుపల్లి సీతారాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహ రెడ్డి ,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ,సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి,సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ఎండి.జహంగీర్ గారు, మల్లు నాగార్జున్ రెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ,మాటూరి బాలరాజు ,దోనూరి నర్సిరెడ్డి ,మేక అశోక్ రెడ్డి , వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య ,ఎండి పాషా ,బండారు నర్సింహ ,బొడ్డుపల్లి వెంకటేష్ ,నాయకులు మామిడి వెంకట్ రెడ్డి ,కూరేళ్ల నర్సింహా చారి ,రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాలకు చెందిన సిపి(ఐ)ఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలి



- కమిషనర్ చక్రపాణి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక పట్టణ అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలని పురపాలక కమిషనర్ చక్రపాణి అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఆలేరు పట్టణం మరియు బహుదూర్ పేట ,సాయి గూడెంలో , పనుల ప్రణాళికలో భాగంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడైన మోటర్లు మరమ్మత్తు పనులు చేపట్టామన్నారు. మిషన్ భగీరథ తరఫరాలు ఇటీవల అంతరాయం జరిగినప్పుడు ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు సరఫరా చేశామన్నారు. పట్టణ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల కొరకు నిధుల కొరత ఉందన్నారు. ప్రభుత్వం నుండి నిధుల రాక తగ్గిందని, మున్సిపాలిటీలో ప్రజలు కడుతున్న పన్నుల ఆధారంగానే అభివృద్ధి పనులు జరుగు ఉన్నాయన్నారు. ప్రజలందరూ వివిధ రకాల పన్నులు సకాలంలో చెల్లించి, పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన పురపాలక అభివృద్ధి సమావేశంలో, పట్టణ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించుకున్నప్పటికీ ,నిధులు మంజూరు కాలేదన్నారు. ఆలేరు పట్టణం చేరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పట్టణం చుట్టూ రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయని, వెంచర్ల నుండి పట్టణాభివృద్ధికి రావాల్సిన నిధులు స్థల కేటాయింపు పై మాట్లాడుతూ అవకతవకలపై విచారిస్తామన్నారు. భూ సమస్యలపై ఫిర్యాదుల అందినట్లయితే వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత



నవతెలంగాణ -ఆలేరుటౌన్

గ్రూప్స్ పరీక్షలలో పేపర్ లీకేజీ కారణంగా పరీక్షలు రద్దు కావడంతో, తిరిగి ప్రభుత్వం పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఆలేరు పట్టణంలో గ్రూప్స్ పరీక్షలు రాసేందుకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువతి యువకులు పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. జూన్ 11, గ్రూప్ వన్ లో స్టేజి వన్ , జులై ఫస్ట్, గ్రూప్ ఫోర్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.ఆగస్టు 29, 30 తేదీలలో గ్రూప్ 2 , గ్రూప్ -3కి ప్రభుత్వం ప్రకటన చేయాల్సి ఉంది. గ్రూప్స్ రాసేందుకు ఆలేరు నియోజకవర్గ కేంద్రం,పట్టణం మరియు రాజపేట,మోటకొండూరు, యాదగిరిగుట్ట, తుర్కపల్లి ,బొమ్మలరామారం , గుండాల, ఆత్మకూరు, మండలాల నుండి గ్రాడ్యుయేషన్ డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు పరీక్షలకి సిద్ధమవుతున్నారు. గ్రూప్స్ వన్ ప్రిపేర్ కోసం తెలుగు అకాడమీ బుక్స్, సిలబస్ ప్రకారం, గతంలోనే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించి , రిజల్ట్ వచ్చిన తర్వాత లీకేజీ విషయం బయటపడడంతో గ్రూప్ వన్ పేపర్ ప్రభుత్వం రద్దు చేసింది. పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్ 2, 3, 4 సైతం పరీక్షలకు తేదీలు ఖరారు చేశారు. గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే యువత రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమందిఉన్నారు. నెలల తరబడి యువత గ్రూప్స్ కు ప్రిపేర్ అయి పరీక్ష ల కి సిద్ధమవుతున్నప్పటికీ ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకి గురవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రూప్స్ తో పాటు ప్రభుత్వ శాఖలో వివిధ స్థాయిలలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఉద్యోగాలు వేలాదిమంది పరీక్షలకు సిద్ధమవుతున్నారు. సెంట్రల్ గ్రూపులో ఐఆర్ఎస్, ఐఏఎస్ ,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అటవీశాఖ, గ్రూప్ బి నోటిఫికేషన్ డిసెంబర్ నెలలో ఉండవచ్చని నిరుద్యోగ యువత ఎదురుచూస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల టాప్ సెలక్షన్ కమిషన్ ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ శాఖలలో ఎస్ఎస్సి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉంటుంది. నోటిఫికేషన్ ఏప్రిల్ నెలలో జారీ చేశారు.ఇందులో మూడు రౌండ్లుగా విభజిస్తారు. ఫస్ట్ రౌండ్లో మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్ , జనరల్ నాలెడ్జి, లాజికల్ రీజనింగ్ వివిధ అంశాలలో ప్రశ్నలు ఉంటాయి. సెకండ్ రౌండ్ లో మ్యాథమెటిక్స్ ,ఇంగ్లీష్ అధిక శాతం తీసుకుంటారు. ఇందులో టాప్ సెలక్షన్ అయిన వారికి కంప్యూటర్ టెస్ట్ హై టెస్ట్ రీడింగ్ రైటింగ్ టెస్ట్ టైపింగ్ టెస్ట్ చూసి మెరిట్ ప్రకారం ఖాళీలు, వేకెన్సీలు భర్తీ చేస్తారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి నిరుద్యోగిఈ పరీక్షలకు హాజరు కావచ్చు. ఇంటర్మీడియట్ విభాగంలో ఏహెచ్ఎస్ఎల్ లో హయ్యర్ సెకండరీ లెవెల్లో, గ్రూప్ డి , గ్రూప్ సి, అన్ని శాఖలలో ఉన్న ఖాళీలు భర్తీ చేయబడతాయి. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారికి సి హెచ్ ఎస్ ఎల్ కాగా, డిగ్రీ పూర్తి చేసిన వారికి సిజిఎల్ గ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ విభజించారు. బీటెక్, టెక్నికల్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ పోస్టులు ఉంటాయి. ఇంగ్లీష్ మ్యాక్స్ కాకుండా టెక్నికల్ సబ్జెక్టుల వారిగా ప్రశ్నలు ఇవ్వబడతాయి. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు కసరత్తు చేస్తున్నారు. వేళలో ఉన్న పోస్టుల కొరకు ,లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందేందుకు సిద్ధమవుతున్నారు.

పంచాయతీ కార్యదర్శి సోనీ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన సోనీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆత్మ హత్య చేసుకోవడానికి కేసిఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలని, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ మండల కేంద్రంలో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మె పట్ల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలే కారణమని,సోనీ ఆత్మ హత్యకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి,సోనీ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియ డిమాండ్ చేశారు. 27 రోజులుగా, వీఓఏలు,16 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె లు,దీక్షల పట్ల ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందని,అందుకు సోనీ మరణమే ఇందుకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు.సోనీ లాంటి ఘటనలు పునరావృతం కాకముందే ,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఇంటర్మీడియట్, 10వ తరగతి లో ప్రతిభ కనబరిచినవిద్యా కుసుమాలు, ఆణిముత్యాలు ఇంటర్మీడియట్ బైపీసీలో 978 మార్కులు సాధించిన దేవి. ధీరజ్ కుమార్ వేణు, తమ్ముడి వెల్లువ ప్రభంజన్ రావ్ తండ్రి పద్మారావు 963/1000, పదవ తరగతి లో దార్ల రాహుల్ తండ్రి భాస్కర్ 9.3 , ఇటీవల వెలువడిన ఫలితాలలో ఉత్తీర్ణత, జీపీఎస్ సాధించగా, మండల కేంద్రంలో ఆదివారం శివ సాయి మాల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కొప్పు ఉమేష్, మధ్యల తిరుపతి,దేవి వేణు, గొర్ల శ్రీనివాసు, దొనకొండ స్వామి, వల్లమాల వెంకటస్వామి,,మద్దెల వెంకటేష్, బల్లిక రాజు, మద్దెల తిరుమల, బండారి శేఖర్, కృష్ణ, చింటూ, శివ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష



నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షా ఆదివారం 278 వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి గంధమల్ల వెంకటేశం, బింగిరమేష్ , చల్లురిచిన్న పోచయ్య, కలకుట్లకొమురయ్య, బోగరాజు ,కొమ్మగానిశాంతయ్య ,బల్లమహేష్, బిరువెంకటేశం ,కటకంనగేష్, తుంగబాషయ్య, గోళికిరన్ ,ఎలగందులశ్రీనివాస్, నరేష్, కటకంప్రశాంత్ ,కటకంగణేష్, కటకంశివ, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో సత్తా చాటాలి

నవ తెలంగాణ- రాజాపేట



రెగ్యులర్ ఎగ్జామ్స్ తో పాటు కాంపిటీటివ్ పరీక్షల్లో విద్యార్థులు సత్తా చాటాలని శ్రీ సరస్వతీ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ అన్నారు. ఇంటర్,డిగ్రీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా సాంకేతిక విద్యా ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్ ,మోమెంటో లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్ అధ్యాపకులు నగేష్, రాజు, రవి, కృష్ణ, అనిల్, కర్ణాకర్,శ్రవణ్, రాజు ,లావణ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో హలాయి..బలాయి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు మాలల ఆధ్వర్యంలో అలైబలై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఆలేరు ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి కొత్త కృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ చింతల సాయిబాబా, అడ్వకేట్ అనిల్ కుమార్, సంఘం నాయకులు దయ్యాల కృష్ణమూర్తి,మద్దెల కృష్ణ,చింతల నాగరాజు, కుడుదుల సత్యనారాయణ, చింటూ, సాయికుమార్, బొపిడి యశోద, మద్దెల తిరుపతి,డి కృష్ణ,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని రాఘవాపురం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాఘవపురం నుండి కొలనుపాక వరకు బీటి రోడ్డు వేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్క రాంప్రసాద్, గ్రామ శాఖ అదేక్షుడు కరికే మల్లేశం, బీఆర్ఎస్వీ నాయకులు పరిదే సంతోష్,వార్డు సభ్యులు బండ శ్రీశేలం, మద్దెల నరేష్,ఉప్పాలి రాజు,సాయబోయిన మహేందర్,కరికే మల్లేష్, అరె పాండు, మామిడల అంజయ్య, అమర్ .చెందు తదితరులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గండి రామయ్య కుటుంబ సభ్యులను ఆదివారం బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కృష్ణమూర్తి, ఎంపీటీసీ లక్ష్మి ,నాయకులు రవీందర్ రెడ్డి ,శివ కుమార్ ,రవి, వేణు రెడ్డి ,నాగేందర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ భీమగాని రాములుకు ప్రశంసాపత్రం

భువనగిరి:యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు సర్పంచ్ సీపీఐ(ఎం)కు చెందిన భీమగాని రాములు పరిపాలన విభాగం, డీపీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లో గ్రామ స్వయం అభివృద్ధి సాధికారతపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి 20 మంది సర్పంచ్ లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పై పలు అంశాలను తెలిపారని చెప్పారు. మౌలిక వసతులు పారిశుధ్యం, విద్య, వైద్య అంగన్వాడి, మహిళా అభివృద్ధి లాంటి 20 అంశాలపై చర్చ జరిగిందన్నారు. ఈ అంశాలపై తను చర్చలో పాల్గొని పలు అంశాలను, గ్రామ అభివృద్ధిని ప్రస్తావించామని తెలిపారు. ఈ చర్చలలో తను ప్రస్తావించిన అంశాలు, గ్రామ ప్రగతి ని వివరించాడాన్ని అధికారులను ఆకట్టుకున్నాయన్నారు. గ్రామ అభివృద్ధి ని గుర్తించిన అధికారులు తనకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

వ్యక్తికి చేయూత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన వ్యక్తికి కాలుకు గాయం కావడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న నిస్సాయ స్థితిలో ఉన్న వ్యక్తికి మండల కేంద్రంలో ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య పరామర్శించారు .ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేశారు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాన్రాజు శివకుమార్, ఉట్కూరి సురేష్, కలకుంట్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులువేముల నాగరాజు

నవ తెలంగాణ -వలిగొండ



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించగా ఈసమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఈనెల 23 నుండి 25 వరకు భువనగిరిలో జరుగు ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారు ఈ శిక్షణ తరగతులకు భువనగిరి లోని వెనెల కళాశాలలో మూడు రోజుల పాటు జరుగనుంది జిల్లా వ్యాప్తంగా 200ల మంది ప్రతినిధులు హాజరవుతా ఉన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్,మండల సహాయ కార్యదర్శి పోలేపాక విష్ణు తదితరులు పాల్గొన్నారు

సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా పోటీలకు ఏర్పాట్లు



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఈనెల 15, 16, 17, తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు క్రీడా మైదానంలో నిర్వహించు క్రీడలు , సీఎం కప్ క్రీడా పోటీలకు, కబడ్డీ, వాలీబాల్, కోకో,ఫుట్‌బాల్ల్, కోర్టులు వేస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ ఆర్గనైజర్, వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు , మురళి, లింగయ్య, మాదాసు జోసెఫ్, మధుసూదన్, భాను, చంద్ర, ప్రభ, లావణ్య, పాల్గొన్నారు.

16న నిర్వహించే రెడ్డి సంక్షేమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయండి

- రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి

నవతెలంగాణ- వలిగొండ

మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 16న మంగళవారం ఉదయం 10 గంటలకు రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ,ప్రతి గ్రామం నుండి ప్రతిపాదించబడిన మండల కమిటీ బాధ్యులు సమావేశానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గూడూరు జంగారెడ్డి తెలిపారు. ఆదివారం స్తానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ కమిటీల బలోపేతం, రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం, రైతు సమస్యలపై, ప్రభుత్వ సబ్సిడీలు పేద విద్యార్థుల విదేశీ చదువుల స్కాలర్ షిప్ లు మంజూరు కోసం సంఘం అభివృద్ధి కోసం, ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు కోసం ఇతర విషయాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కోశాధికారి జక్క సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్క పద్మా రెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, జక్క జంగారెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం మీద ఉన్న ప్రేమ ఆలేరు నియోజకవర్గ ప్రజలమీద లేదు

- వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్

నవతెలంగాణ- ఆలేరురూరల్



ఆలేరు ఏమల్యే ఈ నియోజకవర్గ అభివృద్ధి మీద ప్రజల మీద ఏమాత్రం ప్రేమ లేదు కాని ఆత్మీయ సమ్మేళనాలు పెడుతూ ఆలేరు ప్రజలను మోసం చేస్తున్నారని వైఎస్సార్‌టీపీ ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపు రాబోయే రోజుల్లో ఆలేరు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బంద్రు ఆంజనేయులు, రగాళ్ళ విజయ్, జనిమియా,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -ఆలేరురూరల్

1994 నుండి 99 వరకు ఒకటో తరగతి ఐదవ తరగతి చదువుకొని 23 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించారు .ఈ సందర్భంగా మిత్రులందరు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు . అనంతరం షీల్డ్ బహుకరించి శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, రామనర్సయ్య ,సత్తయ్య ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.